


# భవిష్యనిధి బంగారు గని!

కొమ్మిడి మత్స్యేంద్ర రెడ్డి

"ఎంకన్న బాబొస్తున్నాడు! జాగ్రత్తయ్యో!" పిండి రుబ్బుతున్న తాయారు హెచ్చరికతో టీ వడబోస్తున్న బంగారి ఓరకంట చూశాడు.

పాతిక గజాల దూరంలో ఎవరితోనో మాట్లాడుతూ వస్తున్నాడు ఎంకన్నబాబు.

"ఏదవది! మూణ్ణెల్లనుంచి అప్పుడూ, ఇప్పుడూ అంటూ దాటేస్తున్నాడు. రెండొందల పైచిలుకయింది ..." గొణుక్కుంటున్న భర్తవైపు విసుగ్గా చూస్తూ కసురుకుంది తాయారు.

"నువ్విలా అవ్వనంగా అరువిస్తుంటే రెండొందలేం ఖర్మ .... అయిదొందలు కూడా దాటిపోతుంది. ఆ బాబుదేం పోయింది. టిఫినూ, టీలతోపాటు అరువు భోజనం కూడా చేస్తూ హాయిగా బ్రతికేయగలడు!" రోట్లోని పలుచని పదార్థాన్ని వేళ్ల మధ్యనుండి విసురుగా విదిలిస్తూ అంది.

"కాస్త నెమ్మది! ఎంతయినా సదువుకున్నోడు. అభిమానమున్న మనిషి!" ఇబ్బందిగా చూస్తూ అన్నాడీసారి బంగారి.

"గుడ్ మార్నింగ్, బంగారి మామా! హల్లో తాయారత్తా! ఏమిటా రుసరుసలు? బేరాలు చూస్తే బాగానే ఉన్నాయి మరి...?" బెంచీలపై కూర్చున్న కస్టమర్లను గమనిస్తూ అన్నాడు ఎంకన్నబాబు తనూ ఒక స్టూలును కౌంటరుకు దగ్గరగా లాక్కుంటూ.

"రుసరుసలు కాకపోతే సరసాలాడుకుంటామా బాబూ! అసలే రాబడి అంతంత మాత్రం ... అందులో సగం అరువు పద్దులే అయితే, ఇక బడ్డీ కట్టెయ్యక తప్పదని మీ వెర్రిబాగుల మామను హెచ్చరిస్తున్నా, అంతే!" ఆ మాటల్లోని శ్లేష స్పష్టంగా

తెలుస్తూనే ఉన్నా, 'అది మామూలే' అన్నట్టు, పైగా అదేదో పెద్ద జోకయినట్టే గలగలా నవ్వాడు ఎంకన్న బాబు.

"బిజినెస్సన్నాక అరువు బేరాలూ, లాభనష్టాలూ తప్పవత్తా! పెద్దపెద్ద బ్యాంకిల్లో కూడా కొన్ని మొండి ఖాతాలుంటాయి. ఏకనమిక్స్ అంటే అదే మరి! అవునూ ... అసలు నేనిప్పుడు పరుగెత్తుకొచ్చింది ఎందుకో తెలుసా?" ఒళ్లో పెట్టుకున్న సంచీలోంచి న్యూస్‌పేపరు తీస్తూ అడిగాడు.

"ఉరుకులు పరుగులతో రోజూ వచ్చేదేగా? ఇందులో కొత్తేముంది? కొంపదీసి రేపటినుండి నన్నే పరుగెత్తుకొచ్చి బెడ్ కాఫీ ఇవ్వమంటే... మాత్రం కుదరదు ...!"

ఎంకన్నబాబు ముఖంలో ఆ మాటలు ఎలాంటి ఫీలింగూ కలిగించకపోవడంతో మళ్లీ తన పనిలో లీనమైంది తాయారమ్మ.

"నీకో గుడ్ న్యూస్, మామా! ఉల్లి పెసరట్టు ఫ్రీగా పెట్టిస్తేనే చెప్తా మరి!"

"నువ్వేం చెప్పొద్దు! ఎందుకంటే సగం ఇడ్లీ ముక్క కూడా ఇవ్వను!" అతడివైపు చూడకుండానే అనేసి, "ఏం రసూల్ భాయ్! కనిపించడం లేదు!" ఇడ్లీ ప్లేటందిస్తూ పరామర్శించాడు బంగారి.

పొగలు కక్కుతున్న ఆ ఇడ్లీలను ఓరకంట చూస్తూ మళ్లీ అన్నాడు ఎంకన్నబాబు "నిజం చెప్తున్నా, మామా! ఈ వార్త విన్నారంటే ఎగిరి గంతేయడం ఖాయం! ఆ తర్వాత మీ ఇష్టం!"

ఆ మాటలంటున్న అతడివైపు ఒక్క క్షణం వింతగా చూసి భర్తను సైగలతోనే పిలిచింది. "నెలల తరబడి అరువు పెడతాడే తప్ప ఫ్రీగా కావాలని ఈ రోజే కొత్తగా అంటున్నాడు. నిజంగానే ఏదో విశేషమున్నట్టుంది ...!" భార్య మాటలు విన్న బంగారి కూడా సాలోచనగా చూశాడు తల పంకిస్తూ.

"ఏమంటావ్? త్వరగా చెప్పండి! పెసరట్టు పెడ్తారా, వెళ్లమంటారా? ఇంకా చాలా చెవుల్లో ఈ శుభవార్త ఊదాలి!" అంటూ లేవబోతున్నప్పుడు టీగ్లాసు పట్టుకుని వచ్చాడు బంగారి.

"ముందిది తాగి, ఆ గుడ్ న్యూస్ ఏమిటో చెప్పేయ్! అది నిజంగానే గుడ్డయితే ఆనక పెసరట్టు సంగతి చూద్దాం!" గ్లాసందిస్తూ అన్నాడు.

నవ్వుకున్నాడా మాటలకు ఎంకన్నబాబు.

"అలా కూర్చోండి మరి! ఈ టీ డబ్బులు కూడా ఖాతాలో రాసుకో ... పెసరట్టు వద్దులే! కానీ, విషయం మాత్రం జాగ్రత్తగా విను. నిజంగానే ఇది శుభవార్త. అత్తకూడా రావాలి!" నవ్వుతూ అన్నాడు. "నువ్వు ఉడిపి హోటలు ఉద్యోగం నుండి ఎప్పుడు రిటైరయ్యావు? సరిగా డేట్‌తో సహా చెప్పాలి!" సంచీలోంచి కాగితాలు తీస్తూ అడిగాడు.

"కౌంటర్లో రిజిస్టరుంది. అదిలా పట్రావే, తాయారూ!" కొంగుకు చేతులు తుడుచుకుంటూ వస్తున్న భార్యను పురమాయించి, "ఏడాది దాటిందేమో? అప్పుడొచ్చిన పి.ఎఫ్. డబ్బులతోనే కదా ఈ జాగా కొని కొట్టు పెట్టుకున్నది. దగ్గరుండి అన్నీ చేయించింది నువ్వేనాయే! ఇంతకీ అసలు విషయమేమిటో చెప్పనేలేదు!" ఈసారి కాస్త కుతూహలంగానే అడిగాడు.

తాయారు తెచ్చిన నోట్‌బుక్‌ను తీసుకుని బంగారికి అందిస్తూ, "ఎక్కడ రాసుకున్నావో చూసి సరిగ్గా చెప్పు!" అన్నాడు ఎంకన్నబాబు.

"నువ్వే చూడు! ఉడిపి హోటల్లో వంటవాడిగా చేరినప్పటినుండి, మొన్న రిటైరయ్యేదాకా పాతికేళ్లపాటు రాసుకున్న ఖాతా ఇది!"

"అబ్బా! ఏమో అనుకున్నాను సుమా! పకడ్బందీగా మెయిన్‌టైన్ చేశావే! నెలనెలా తీసుకున్న జీతం ..." పేజీలు తిరగేస్తూ అని, "ఊఁ, ప్రతినెలా కట్టిన పి.ఎఫ్. డబ్బు, ఎక్కౌంట్ నంబరూ, గుడ్! చివరికి రిటైరైంది కూడా కార్మిక దినం నాడు ఫస్ట్ మే నైన్టీ త్రీ అన్నమాట! కంగ్రాట్స్ మామా! నీకు పెన్షన్ వస్తుంది!" రిజిస్టరు మూసేస్తూ ఉత్సాహంగా చెప్పాడు.

అర్థం కాక అయోమయంలో పడిపోయాడు బంగారి. "పెన్షనేమిటి ఎంకన్నబాబూ? నేను చేసింది ఉడిపి హోటల్లో 'కుక్కు' పని. జిల్లా కలెక్టర్ కాదు. నాకు పెన్షన్ రావడమేమిటి?" వింతగా అడిగాడు.

"గవర్నమెంటు ఉద్యోగులకు మాత్రమే పెన్షన్ ఇవ్వడమన్నది నిన్నటిమాట! ఇప్పుడు హోటల్స్, సినిమా హాళ్లు, ఫ్యాక్టరీస్, ఏ ప్రైవేటు కంపెనీలోనైనా సరే, పనిచేస్తూ ఎంప్లాయీస్ ప్రావిడంట్ ఫండు మెంబరయితే చాలు, అందరికీ పెన్షన్ ఇచ్చే రూలు వచ్చింది. అందుకే గదా గుడ్ న్యూస్ గుడ్ న్యూస్ అని చెవులు తెగిన మేకలా అరుస్తూంట!


అతడి సీరియస్‌నెస్ చూసినాక నమ్మకం కుదరడం మొదలయింది బంగారికి. కానీ, అంతలోనే నిరుత్సాహంగా "ఆఁ... ఇప్పుడేం రూల్ పెడ్తే ఏంలే, బాబూ! రిటైరయ్యి ఇన్నేళ్లయింది. ఇదేదో అప్పుడే వొచ్చి ఉంటే ఈ వ్యాపారానికి, ఆ పెన్షన్ కూడా తోడై కాలం గడిచిపోయేది. నువ్వన్నట్టు అప్పుడది నిజంగానే గుడ్ న్యూసయ్యేది!" నిట్టూరుస్తూ లేవబోయాడు.

కానీ లేవనీయలేదు ఎంకన్నబాబు.

"కూర్చో! కూర్చో! మరీ అంత నిరాశపడకు! లాభం లేకపోతే గుడ్ న్యూస్ అని నిన్నెందుకు ఊరిస్తానట? ప్రావిడెంట్ ఫండు మెంబర్స్ కోసం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఇపిఎస్) 16-11-1995 నుండి ప్రకటించినా, అసలు 1-4-1993 నుండే అమల్లోకి తెచ్చారు. నువ్వు లక్కీగా నెలరోజుల తర్వాత 1-5-1993న రిటైరయ్యావు. అందుకే నీకు అప్పటినుండి నెలనెలా పెన్షన్ వస్తుందన్నమాట!"

దంపతుల్లో క్షణక్షణానికీ టెన్షన్

## ఆఫీసర్‌నవుతా!



ఇదో బాలనటుడి ఆశయం. ఎలాటి ఆఫీసరు? అనడిగితే, 'అదికూడా తెలీదా?' అన్నట్టు ముఖం పెట్టి, "టై కట్టుకుని ఆఫీసుకెళ్తారే... ఆ ఆఫీసర్!" అన్నాడు. ఇంతకూ ఆ బాలనటుడెవరంటే 'కుచ్ కుచ్ హోతా హై'తో అందరి దృష్టిలో పడిన పర్జాన్‌దస్తూర్. పర్జాన్‌కు గొప్ప అభిమాని అతని తమ్ముడు రుషద్. తన తమ్ముడుకూడా సినీరంగంలో వుండవలసినవాడని పర్జాన్ అభిప్రాయం. ఇద్దరూ ఒకర్నొకరు గొప్పగా ప్రేమించుకుంటారు. పర్జాన్ తరువాతి చిత్రం 'మొహబ్బతే'లో అతనిది చాలా చిన్న పాత్రే. బహుశా ఓ నాలుగైదు రోజుల షూటింగులో పాల్గొంటే చాలు. చూద్దాం, భవిష్యత్తులో ఎంత మంచి హీరో అవుతాడో!

ఎస్.

పెరిగిపోతున్నది ఆ మాటలు వింటూంటే.

"కానీ, పి.ఎఫ్. సెటిల్‌మెంట్ చేసుకునే కదా నేనీ హోటలు పెట్టుకున్నది!" చిన్నబుచ్చుకుంటూ అన్నాడీమారు.

గలగలా నవ్వాడు ఎంకన్నబాబు అతడి ముఖకవళికలు చూసి. "రిటైరైన తర్వాత ఇన్నేళ్లదాకా పి.ఎఫ్. సెటిల్‌మెంట్ చేసుకోకపోవడానికి మనమేమైనా టాటా, బిర్లాల బంధువులమా, మామా? అది సమస్య కాదు. ఇప్పుడీ కొత్త పెన్షన్ స్కీమ్ ద్వారా పెన్షన్ పొందడానికి 1-4-93 నాటికి పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి, అప్పటికి అమల్లో ఉన్న ఫామిలీ పెన్షన్ ఫండ్ -71లో మెంబర్ అయి ఉంటే చాలు. తీసుకున్న ఎఫ్.పి.ఎఫ్. డబ్బును తిరిగి చెల్లిస్తే నీ మెంబర్‌షిప్ ఈ కొత్త స్కీమ్‌లో కూడా ఉన్నట్టే లెక్క! నువ్వు బతికినంత కాలం పెన్షన్ వస్తుంది. ఆ తర్వాత తాయారత్తక్కూడా ..." తాయారువైపు చూసి నవ్వుతూ చెప్పాడు.

చివుక్కుమంది తాయారు, ఘనస్వామాటలకు.

"అవేం మాటలు బాబూ! ఆయన చేతుల్లో ముత్తయిదువులా పోవాలని ఎన్ని దేవుళ్లకు మొక్కుకుంటున్నానో తెలుసా?" చిన్నబుచ్చుకుంటూ అంది.

"అబ్బ! నీ సెంటిమెంట్ మండిపోను! ఆ బాబు చెప్పేది రూలు పొజిషనే!" అని భార్యను ప్రేమగా మందలిస్తూ, "అయితే, నిజంగానే పెన్షన్ వస్తుందంటావా?" మళ్లీ అడిగాడు.

"అదేమిటి మామా? ఇలాంటి విషయాల్లో జోక్ చేస్తానా? నువ్వెంత డబ్బు తిరిగి చెల్లించాలో, పెన్షన్ ఎంత వస్తుందో కూడా ఇప్పుడే చెప్తా చూడు!" అంటూ కాగితంపై వేసి చూపించాడు. "ఇంకా నీకేమన్నా డౌట్స్ ఉంటే బర్కత్‌పురాలోని పి.ఎఫ్. ఆఫీసుకెళ్లాం!" అని టైము చూసుకుంటూ, "అబ్బో! చాలా పొద్దుపోయింది!" అంటూ లేచాడు ఎంకన్నబాబు.

"అయ్యో! ఉల్లిపెసర తిని, పో బాబూ!" ప్రేమగా అంది తాయారీమారు.

"పెసరట్టేం ఖర్మత్తా! బంగారి మామ పెన్షన్ అందినాక విందు భోజనమే చేస్తా! ఇప్పుడు అర్జంటుగా రాజన్నను కలవాలి. పాపం, ఇంకో రెండు నెలల్లో రిటైరవుతున్నాడట. అమ్మాయి పెళ్లి పి.ఎఫ్. డబ్బులతో అవుతుంది కానీ, ఆ తర్వాత ఎలా అని ఎప్పుడు కనిపించినా మథన పడుతున్నాడు. ఇప్పుడీ పెన్షన్ పథకంతో అతడి సమస్య కూడా తీరిపోయింది. ఈ విషయం చెప్తే కానీ నాకు కాలు నిలవదు!" అంటూనే బయలుదేరాడు.

"పాపం! ఇబ్బందుల్లో పడీ ... పరకా అరువు పెట్టినా ఎంకన్నబాబు మంచోడు!" వెళ్తున్న అతడివైపే చూస్తూ మనస్ఫూర్తిగా అంది తాయారు.

చార్మినార్ ఫ్యాక్టరీలో గత ముప్ఫయ్యేళ్లనుండి ఆపరేటర్‌గా పనిచేస్తూ, మరో రెండు నెలల్లో పదవీ వీరమణ చేయబోతున్న రాజన్న వాలుకుర్చీలో కూర్చుని పేపరు చదువుతున్నవాడల్లా కూరగాయల సంచీతో ప్రవేశించిన ఎంకన్నబాబును చూస్తూనే ఆప్యాయంగా ఆహ్వానించాడు.

"ఇదేమిటి ... అసలే ఉద్యోగం, సద్యోగం లేనివాడివి! వచ్చినప్పుడల్లా ఏదో ఒకటి తేవడమెందుకు?" సంచీని తీసుకుంటూ మందలింపుగా అంది లలితమ్మ.

"ఆఁ... నేనెక్కడ కొని తెస్తానమ్మా! మీలాంటి వాళ్లెవరో ఇస్తే పట్టుకొచ్చా, అంతే!" నవ్వుతూ చెప్పి, "ఏమిటీ విశేషాలు, పేపరు తెగ తిరగేస్తున్నావ్?" అడిగాడు రాజన్ననుద్దేశించి.

"నీ పనే బాగుందోయ్! ముప్ఫయ్యేళ్లనుండి రెక్కలు ముక్కలయ్యేలా నౌకరీ వెలగబెడుతున్నానా ... ఇప్పుడు చూడు, రెండ్రోజుల నుండి పేపర్లు చూస్తుంటే గుండెలు పగిలిపోతున్నాయి. విసురుగా పేపరును కుర్చీపక్కన నేలపై పడేస్తూ అన్నాడు రాజన్న.

"అదేమిటి? ఇంకో నెల రోజుల్లో హాయిగా రిటైరైపోతున్నావ్. అమ్మాయి పెళ్లీ కుదిరింది ..."

అతడి మాటలను మధ్యలోనే త్రుంచేశాడు రాజన్న. "ఈ బాధంతా అందుకే! ఇప్పటిదాకా ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రావిడెంట్ ఫండ్‌లోంచి చిల్లిగవ్వ కూడా ముట్టుకోలేదు. ఇన్నేళ్లకు నాదొక నలభై, కంపెనీదొక నలభై వేలు కూడినాయి. దాంతో అమ్మాయి గట్టెక్కుతుందని ఇంతకాలం నిశ్చింతగా ఉన్నా ..."

"మరిప్పుడేమైంది?" గుడ్లనీరు గుక్కుకుంటున్న అతడివైపు ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు ఎంకన్నబాబు.

"ఇంకేం కావాలి? ఈ పేపర్లు చూడు! మాలాంటి ప్రైవేట్ వర్కర్స్‌కోసం గవర్నమెంట్ కొత్త పెన్షన్ స్కీమ్ పెట్టిందట. కంపెనీ వాటాను అందులోకి మళ్లిస్తారట. డబ్బు పూర్తిగా చేతికందుతుందనుకున్నాం గానీ, సగం పట్టేసుకుని నెలనెలా పెన్షనిస్తామంటే శేష జీవితం గడిచిపోతుందేమో కానీ, అమ్మాయి పెళ్లెలా అవుతుంది? నువ్వే చెప్పు?" ఆ మాటలంటూంటే అతడి కంఠం రుద్ధమయింది.

చలించిపోయాడతని స్థితిని చూసిన ఎంకన్నబాబు.

"కంపెనీ షేర్ ఇవ్వరని ఎవరన్నారసలు? నోటిఫికేషన్‌లో అలా లేదే...?"

"ప్రభుత్వం చేసేవన్నీ ముందే చెబుతుందా! పేపర్లలో రాస్తున్నారు, చూడు!" కింద ఉన్న పేపరును అందిస్తూ అన్నాడీమారు.

కానీ అందుకోలేదు ఎంకన్నబాబు. కుర్చీ దగ్గరగా లాక్కుని రాజన్న మోకాళ్లపై చేతులు వేసి చెప్పాడు

"రెండ్రోజుల నుండి ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో మకాం వేసి మరీ వాకబు చేశాను. గవర్నమెంటు జీవో కూడా ఇదిగో, ఈ సంచీలోనే ఉంది. ఇక పేపరు చదివి తెలుసుకోవాలసిందేమీ లేదు. ఆమాటకొస్తే నీ క్కూడా ఆ అవసరం లేదు. అయినా, నాకు తెలియకడుగుతానూ .... మీ అమ్మాయికి వ్యవసాయం చేసుకునే వాడితో

## దర్శకుడు శంకర్‌కు బెదిరింపు ఫోన్లు!

తమిళంలో కన్నా తెలుగులోనే పెద్ద హిట్టయిన 'ఒకే ఒక్కడు' చిత్రదర్శకుడు శంకర్. కాని ఆ చిత్రాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధిని విమర్శిస్తూ తీసినదని కొందరు డి.ఎం.కె. అభిమానులు శంకర్‌కు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని కొన్ని తమిళపత్రికల్లో రాశారు. ఇది తమిళనాడు ముఖ్యమంత్రిని కాక, తెలుగునాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రంలా వుందని ఘరి కొందరు ప్రముఖులంటున్నారు. తమిళనాడులో ఈ చిత్రం తమిళవెర్షన్ 'ముదల్వన్' వీడియో పైరసీ బాగా జరిగిందట. దీనివల్ల చిత్రం కలెక్షన్స్ దెబ్బ తిన్నాయని తమిళచిత్రరంగ ప్రముఖులు అనుకుంటున్నారట. అయినా ముఖ్యమంత్రి అన్నాక ముఖ్యమంత్రే! తెలుగు నాడేమిటి, తమిళనాడేమిటి?



ఎన్.

సంబంధం కుదుర్చుకున్నప్పుడు ఎందరు ... ఎన్ని రకాలుగా చెప్పుకున్నారో మర్చిపోయావా? పల్లెటూరి సంబంధమేమిటని ఒకరంటే, సేద్యాలు మానేసి అందరూ సిటీల్లోకొస్తుంటే ఈయనేమిటి అమ్మాయిని రైతుకిస్తున్నాడని అనలేదా? ఇదీ అంతే! ఏ కొత్త పథకానికైనా మొదట్లో కొంత విమర్శ తప్పదు.

"అవన్నీ కాస్త వివరంగా చెప్పు, బాబూ? తెలిసీ తెలియని విషయాలతో దిగులు పెట్టుకుని మంచమెక్కేట్లున్నాడు!" కాఫీ అందించి, పక్కనే చతికిలపడుతూ అంది లలితమ్మ.

"నేను చెప్పేది కూడా అదే! విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోకుంటే ఇలాగే ఉంటుంది మరి! అసలు సంగతేమిటంటే, పెన్షన్ స్కీమ్ అమల్లోకొచ్చింది 16-11-95 నుండి. అంటే గత నెలలోనన్నమాట. నువ్వు రిటైరయ్యేది వచ్చే నెలలో. అంటే జనవరి 96లో. నీ అక్కౌంటులో 15.11.95 వరకు ఉన్న నీ షేరూ, నీ కంపెనీ షేరూ రెండు మొత్తం పైసా పొల్లుపోకుండా చెల్లిస్తారు!" కాఫీ తాగడానికని చెప్పడం ఆపినప్పుడు, అప్పటిదాకా నిరాసక్తంగా వింటున్న రాజన్నలో చలనం వచ్చింది.

"మరీ పేపర్స్ ...." ఏదో అనబోయాడు.

"మీరు కాసేపు ఊరుకుంటారా? ముందా బాబు చెప్పేది జాగ్రత్తగా వినండి!" కసురుకుంది లలితమ్మ.

వారి ఆదుర్దాకు నవ్వాడు ఎంకన్నబాబు.

"అసలు నీ కొక కాగితంపై వేసి చూపిస్తే కానీ అర్థం కాదు!" అంటూ సంచీలోంచి తెల్ల కాగితాల్ని తీశాడు "ఇప్పుడు నీ జీతమెంత?" అంటూ.

"డి.ఏ.తో కలిపి 3300..." తనూ ముందుకు వంగి కూర్చుంటూ చెప్పాడు రాజన్న.

"అయితే, మేనేజ్‌మెంట్ చెల్లించే పదిశాతంలోంచి 16-11-95 నుండి 8.33 శాతం వాటాను పెన్షన్ ఫండ్‌కు జమచేయడం జరుగుతుంది. అంటే 330లోనుంచి నెలకు 275 చొప్పున రెండు నెలలపాటు మొత్తం 550లు మాత్రమే పెన్షన్ ఫండ్‌లోకి వెళ్తుంది. మిగతా 110 నీ అక్కౌంట్‌లోనే ఉంటాయి."

దిగ్భ్రాంతితో వింటున్న రాజన్న నోటి వెంట మాట పెగల్లేదు.

"పోయిందనుకున్నదంతా దొరికి, పైగా ప్రతి నెలా పెన్షన్ వస్తుందంటే నమ్మబుద్ధి కావడం లేదు కదూ?" నవ్వుతూ చెప్పాడు ఎంకన్నబాబు కాగితాలు అందిస్తూ. అపురూపంగా ఆ కాగితాల్లోని అంకెలను తడుముకుంటున్న భర్తను నిండుగా చూసుకుంది లలితమ్మ.

"ఏదొచ్చినా పట్టలేం ఈయన్ని ..." ప్రేమగా అంటూ లేచి, "వంట పూర్తి కావచ్చింది బాబూ! నీ భోజనం ఇక్కడే! దేవుడిలా వచ్చి మా ఆయనను ఓదార్చావు!" అంది.

"ఈ రోజుకి నన్ను వదిలేయండమ్మా! చాలా పనులున్నాయి. ముఖ్యంగా కమలమ్మను కలవాలి!" సంచీ సర్దుకుంటూ చెప్పాడు ఎంకన్నబాబు.

"అరె! కమలమ్మది అవతలి ఇల్లేగా? కబురు పెడదాం, నువ్వు కూర్చో!" అని వెళ్లింది లలితమ్మ.

"భర్త పోయిన తర్వాత ఎలాగూ ఆవిడకు ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం ఉందిగా? ఈ కొత్త స్కీమ్‌లో మళ్లీ ఇంకేం ఉంది?"

కిటికీలోంచి బయట రోడ్డుపైకి చూస్తున్న ఎంకన్నబాబు ఆ మాటలకు ఇటు తిరిగాడు. "1971నాటి ఫామిలీ పెన్షన్ స్కీమ్ ఇప్పుడొచ్చిన ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్‌లో కలిసిపోయిందిగా! ఇందులో కొన్ని ఎక్స్‌ట్రా బెనిఫిట్సున్నాయి. భర్త పోయిన తర్వాత భార్యకు వితంతు పెన్షన్‌తోపాటు ఇద్దరి సంతానానికి కూడా అదనంగా పెన్షన్ చెల్లింపు ఉంది!"

"ఇది బాగుంది! వచ్చే పెన్షన్‌తోపాటు ఇద్దరు సంతానానికి కూడా అదనంగా పెన్షన్ చెల్లింపు ఉంది!"

"ఇది బాగుంది! వచ్చే పెన్షన్‌తో ఇద్దరు పిల్లలను ఎలా పెంచుకుంటుందోనని అందరమూ బెంగపెట్టుకున్నాం. అయితే, పిల్లలక్కూడా పెన్షన్ వస్తుందన్నమాట. మరి ఇన్ని సౌకర్యాలుండగా ఈ పేపర్లేమిటి...."

"అదంతే! మొదటే చెప్పాగా. ఎవరు ఏ కార్యం తలపెట్టినా ప్రారంభంలో కొంత వ్యతిరేకత తప్పకుండా ఉంటుంది. విడమర్చి చెబితే కానీ కాలక్రమేణా అనుమానాలన్నీ నివృత్తి కావు. ఎవరి మాటెలా ఉన్నా నీ అనుమానం మాత్రం తీర్చగలిగాను! అదిగో... మాటల్లోనే వస్తున్నారు ...!" గేటు తీసుకుని వస్తున్న లలితమ్మ, వెనకే కమలమ్మలను చూస్తూ అన్నాడు.

***

"పనిలోకి వెళ్తున్నావా కమలమ్మా? ఎలా ఉంది?" నెమ్మదిగా అడిగాడు రాజన్న కాసేపటి మౌనం తర్వాత.

తలూపి అంది ఆమె, "ఆయన పోయి అప్పుడే నెల దాటింది. వెళ్లకపోతే దినమెలా గడుస్తుంది బాబూ? అయినా ధైర్యం చాలడంలేదు. ఇద్దరు పసికూనలు ..." మాట పూర్తిచేయలేక కళ్లు వత్తుకుంది.


"పోయిన వాళ్లనెలాగూ తిరిగి తేలేము కదమ్మా! మనలాంటివాళ్లకు ఆసరాగా, గుడ్డిలో మెల్లమాదిరి ప్రభుత్వమేదో కొత్త రూల్సు తెచ్చిందట. అందుకే కబురుపెట్టాం!" ఎంకన్నబాబువైపు చూస్తూ చెప్పాడు రాజన్న.

ఆ మాటలకు కమలమ్మ కళ్లలోనూ ఒక ఆశాకిరణం తొంగిచూసింది.

"అవును, కమలమ్మా! నీ భర్త పోయిన నెల పదిన కాలం చేశాడు. ఆ నెల పదహారు నుండే ప్రావిడెంట్ ఫండ్ మెంబర్స్ కోసం కొత్త పెన్షన్ స్కీమ్ పెట్టారు!"

"భర్త పోయినోళ్లకు ముందే పెన్షన్ ఉందటగా! అది తీసేశారా?" ఆదుర్దాగా అడిగింది ఆమె.

"లేదు, లేదు! దాని స్థానంలోనే 16-11-1995 నుండి ఇంకో రూలు వచ్చింది. పాతపద్ధతిలో నీకొక్కదానికే పెన్షన్ ఇచ్చేవారు. ఇప్పుడలా కాదు. నీతోపాటు, నీ ఇద్దరు పిల్లలక్కూడా వారికి పాతికేళ్లు



నిండేదాకా అదనంగా పెన్షన్ ఇస్తారన్నమాట. ఈ విషయాలు చెప్పడానికే, పొద్దుటినుండి తెలిసిన వాళ్ల ఇళ్లన్నీ తిరుగుతున్నా!"

ఎంకన్నబాబు మాటలతో అప్పటిదాకా దైన్యంగా ఉన్న ఆమె ముఖం విచ్చుకుంది.

"వాళ్లకెంత ఇస్తారో?" యాథాలాపంగా అడిగినట్టున్నా, ఆమె కంఠంలో ఆశ తొంగి చూసింది.

"ఒక్కొక్కరికీ నూట పదిహేనుకు తక్కువ కాకుండా, నీ కొచ్చేదానిలో నాలుగవ వంతు. ఇది పూర్తిగా అదనపు సౌకర్యం. నీ పెన్షన్‌లో ఎలాంటి కోత ఉండదు. ఉదాహరణకు నీకు వెయ్యి పెన్షన్ వస్తే, ఇద్దరు పిల్లలకు చెరి రెండొందల యాభై చెల్లిస్తారన్నమాట. ఇదీ విషయం ..."

"ఇక పిల్లల గురించి బెంగ పెట్టుకోకు, కమలమ్మా! వాళ్లకొచ్చే డబ్బులతో బాగా చదివించు. మంచికీ, చెడ్డకూ మేమెలాగూ ఉన్నాం!" భుజంపై చేయి వేసి భరోసా ఇచ్చింది లలితమ్మ.

"రేపే వెళ్లి కావలసిన ఫారాలూ, అవీ తెద్దాం! నెలరోజుల్లో డబ్బు చేతికందుతుంది. ఇంకేమన్నా డౌట్స్ ఉంటే పి.ఎఫ్. ఆఫీసులోని పెద్ద ఆఫీసరును కూడా కలుద్దాం!" అంటూ లేచాడు ఎంకన్నబాబు.

***

అనుకున్న విధంగానే మరునాడు పి.ఎఫ్. కమిషనరు గారిని కలిశారంతా.

"వర్కర్స్‌ను ఇంత చక్కగా ఎడ్యుకేట్ చేస్తున్న నీలాంటి సోషల్ వర్కర్స్ ఉంటే ప్రభుత్వ పథకాలన్నీ గ్రాండ్ సక్సెస్ అవుతాయి, ఎంకన్నబాబూ!" అంటూ సాదరంగా ఆహ్వానించాడు రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్.

"థాంక్యూ, సార్!" అంటూ కూర్చున్నాక, "స్కీమ్ సర్టిఫికెట్ గురించి మాకు కొంత కన్‌ఫ్యూజన్ ఉంది, సార్!" చెప్పాడు ఎంకన్నబాబు.

"అందులో కన్‌ఫ్యూజనేం లేదండీ! పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి, యాభై ఎనిమిదేళ్లు నిండినవారందరికీ పెన్షన్ వస్తుంది. అఫ్‌కోర్స్ ఏభై సంవత్సరాల వయస్సునుండే పొందవచ్చనుకోండి. అయితే ఏభై ఎనిమిదికి తగ్గిన వయస్సుకు అనుగుణంగా పెన్షన్ను తగ్గించి ఇస్తారు. దీన్ని రెడ్యూస్ పెన్షన్ అంటారు. అలా కాకుండా పది సంవత్సరాల సర్వీసు పూర్తి కాకున్నా, ఏభై సంవత్సరాల వయస్సు లేకున్నా, పెన్షన్ దొరకదు. అందుకే, అలాంటివారికి వివరాలన్నీ పొందుపరిచి 'స్కీమ్' సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. తద్వారా, మరెక్కడైనా ఉద్యోగంలో చేరినప్పుడు స్కీమ్ సర్టిఫికెట్‌లో చూపించిన సర్వీసును లెక్కలోకి తీసుకుంటారు. అలా కాకుండా కేవలం ఒకేసారికి స్వల్ప అమౌంటును చెల్లిస్తే పెన్షన్ సౌకర్యం దెబ్బతింటుందని, ఈ పథకం యొక్క ఉద్దేశ్యం పూర్తిగా దెబ్బతింటుందని భావించి ప్రభుత్వమే 'స్కీమ్ సర్టిఫికెట్' పద్ధతిని పొందుపరిచిందన్నమాట!"

"కానీ .... కానీ ..."

ఎంకన్నబాబు నసుగుతుంటే నవ్వాడు కమిషనరు "అడగండి, మొహమాట పడద్దు!" అని ప్రోత్సహిస్తూ.

"అదికాదు సార్, పది సంవత్సరాలు పూర్తి చేస్తే ఎప్పుడో ఒకప్పుడు పెన్షన్ లభిస్తుంది. కానీ అంతకులోపు వాళ్ల అప్లికేషన్, కూడా .... అదే ఫారం 10- సిలను మీవాళ్లు తిప్పి పంపుతున్నారు!" మనసులోని మాటను బయటపెట్టాడు.




"కరెక్టే! పది సంవత్సరాల సర్వీసు లేనివాళ్లు జనరల్‌గా యంగ్ ఏజ్‌లో ఉంటారు కదా! మళ్లీ ఏదో ఉద్యోగంలో చేరిపోయే అవకాశాలే ఎక్కువ. అలాంటి సందర్భాల్లో పాత సర్వీసుతో కలిపి నిర్ణీత పది సంవత్సరాల సర్వీసును సులభంగా పూర్తి చేసి పెన్షన్ పొందవచ్చు. పెన్షన్ పొందడమన్నది ప్రావిడెంట్ ఫండ్ మెంబరు, అతడి కుటుంబ సభ్యులందరికీ జీవితకాలమంతా వర్తించే ఒక అపురూపమైన సౌకర్యం. ఇలాంటిది ప్రపంచంలో మరే దేశంలోనూ లేదు. అందుకే విత్‌డ్రా చేయనందువల్ల కలిగే లాభాలను వివరిస్తూ మొదటిసారి అప్లికేషన్స్‌ను తిప్పి పంపుతున్నాం. మరెక్కడా ఉద్యోగంలో చేరే ఉద్దేశం లేదని సభ్యుడు కనుక మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అప్పుడు వారి అకౌంట్ సెటిల్ చేస్తున్నాం!" వివరణ ఇచ్చాడు కమిషనరు.

"సార్! నేను వచ్చే నెలలో రిటైర్ అవుతున్నాను. పెన్షన్‌కు అదనంగా ఇంకేమైనా బెనిఫిట్స్ ....?" నోరు విప్పాడు రాజన్న మొదటిసారిగా.

"రిటర్న్ ఆఫ్ కాపిటల్ బెనిఫిట్ అని ఒక సౌకర్యముందండీ! ఉదాహరణకు మెంబరుకు వెయ్యిరూపాయల పెన్షన్ శాంక్షన్ అయిందనుకుందాం. అందులోంచి పదిశాతం తగ్గించి అతడు తొమ్మిది వందలు మాత్రమే తీసుకోవడానికి అంగీకారం తెలిపితే, మరణానంతరం అతడి భార్యకు 'వితంతు పెన్షన్'తోపాటు భర్త పెన్షన్‌కు వందరెట్లు అంటే లక్ష రూపాయల మొత్తాన్ని ఒకే విడతలో చెల్లించడం జరుగుతుంది.

"ఇంకో సౌకర్యం ఏమిటంటే విధి నిర్వహణా క్రమంలో శాశ్వత అంగవైకల్యం చెందినవారికి వయస్సు, సర్వీసుతో నిమిత్తం లేకుండా పెన్షన్ చెల్లించడం జరుగుతుంది.

"ఈ స్కీమ్‌లోని ఇంకో విశిష్టత ఏమిటంటే, అవివాహితులైన సభ్యులు తమ మరణానంతరం పెన్షన్ పొందేందుకు ఎవరినైనా నామినేట్ చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ప్రభుత్వ సిబ్బందికి కూడా లేదు!

"'ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్'లో పొందుపరిచిన అనేక బెనిఫిట్స్‌లో ఇప్పుడు నేను చెప్పినవి కొన్ని మాత్రమే. ఇంకా ఏమైనా వివరాలు కావాలన్నా, సందేహాలున్నా నన్ను కానీ, మా ఇతర అధికారులను గానీ ఎల్లవేళలా సంప్రదించవచ్చుండీ!"

అప్పటికే అపాయింట్‌మెంట్ సమయం పూర్తికావడంతో పి.ఏ. వచ్చి బయట ఎదురుచూస్తున్న వారి వివరాలందించి వెళ్లాడు.

అది గమనించిన ఎంకన్నబాబు కూడా లేచాడిక.

***

"ఇక నన్ను వదిలేయండి!" బయటకొచ్చిన తర్వాత నవ్వుతూ అంటున్న ఎంకన్నబాబు భుజాన్ని గుచ్చిపట్టుకున్నాడు బంగారి "అపుడే వదిలేస్తే, మరి ఉల్లి పెసరట్టు గతేం కానూ?" ఆప్యాయంగా అంటూ.

ఆ మాటలకు అందరూ నవ్వుకుంటూ, బంగారి మామ హోటలు బడ్డీవైపు దారితీశారు. ■